RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
ఆదివారం । 7 । జూన్ । 2026

సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులు దృష్టి సారించాలి : డా. టి. భరత్‌బోడు

గ్రామంలో 'ఖేతి బచావో అభియాన్' అవగాహన సదస్సు

పంట మార్పిడితోనే సుస్థిర ఆదాయం సాధ్యం: ఉద్యాన శాస్త్రవేత్త

శివటేకులపల్లి, జూన్ 6 (తెలంగాణ వాణి):

రైతులు మోతాదుకు మించి రసాయనిక ఎరువులను వినియోగించడం వల్ల భూసారం క్రమంగా తగ్గిపోతోందని, సేంద్రియ ఎరువుల వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని భద్రాద్రి కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. టి. భరత్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా జూన్ 1 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న 30 రోజుల "ఖేతి బచావో అభియాన్" కార్యక్రమంలో భాగంగా శనివారం టేకులపల్లి మండలం బోడు గ్రామంలో "మట్టి పరీక్షలు సమతుల్య ఎరువుల వినియోగం" అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. భరత్ మాట్లాడుతూ, రైతులు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకుని భూమి అవసరాలకు అనుగుణంగా ఎరువులు వినియోగించాలని సూచించారు. మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన వరి రకాలను సాగు చేయాలని సూచించారు. ముఖ్యంగా కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా అందిస్తున్న డబ్ల్యూజీఎల్-44 (సిద్ధి), కేఎన్ఎమ్-1638 వరి రకాలను సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. అనంతరం ఉద్యాన శాస్త్రవేత్త శివ మాట్లాడుతూ రైతులు తమ ఇళ్ల వద్దే ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో కూరగాయలు పండించుకోవాలని సూచించారు. ప్రతి ఏడాది ఒకే రకమైన పంటలను సాగు చేయడం వల్ల పెట్టుబడి వ్యయం పెరిగి, ఆశించిన లాభాలు రావడం లేదన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్, మునగ, తీగజాతి కూరగాయలు వంటి ఉద్యాన పంటలతో పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. ఈ విధానం ద్వారా రైతులకు నిరంతర ఆదాయం లభించడంతో పాటు నేల సారాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో బోడు గ్రామానికి చెందిన సుమారు 40 మంది రైతులు పాల్గొని, శాస్త్రవేత్తలు సూచించిన ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పొందారు.

పరిశుభ్రత, నీటి సంరక్షణపై వార్డు సభ

12, 20వ వార్డుల్లో ప్రజలకు అవగాహన

అచ్చంపేట, జూన్ 06 (తెలంగాణ వాణి):

పరిశుభ్రత, పచ్చదనం, నీటి సంరక్షణ, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని 12వ, 20వ వార్డుల్లో శనివారం వార్డు సభలు నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మురళి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో నెలకొన్న స్థానిక సమస్యలు, ఇంకుడు గుంతల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, నీటి వృథా నివారణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖాదర్ పాషా, మాజీ కౌన్సిలర్లు రమేష్ రావు, ఖాజాబీ, వార్డు ఇన్‌చార్జి లక్ష్మణ్ బాబు, కో-ఆప్షన్ సభ్యుడు షమీం, వార్డు అధికారులు గణేష్, కావ్యతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కమ్మరెడ్డిపల్లి గ్రామంలో విజయవంతంగా గ్రామసభ

ప్రభుత్వ పాఠశాలల్లోని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి

తెలకపల్లి, జూన్ 06 (తెలంగాణ వాణి)

నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి గ్రామంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామసభలో ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కొంతమంది తల్లిదండ్రులు ఇతరులను చూసి తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు యూనిఫామ్ ధరించి బస్సుల్లో వెళ్తుంటే ఆనందపడుతున్నారే కానీ, అందుకోసం అధిక ఫీజులు చెల్లిస్తూ ఆర్థిక భారం మోస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి తల్లితండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించడంతో పాటు అనవసర ఖర్చులను తగ్గించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, విద్య, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, గిర్దావర్లు శ్రీను, రామస్వామి, ఎంఈఓ చిన్‌రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మమత, డిప్యూటీ సర్పంచ్ లక్ష్మి సురేందర్‌రావు, చెన్‌రెడ్డి రామచంద్రారెడ్డి, గోపాల్, లక్ష్మిరెడ్డి, మాజీ ఎంపీటీసీ హుస్సేన్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వార్డు సభ్యులు, హెల్త్ స్టాఫ్ నర్స్ రేణుక, గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖలో మహేశ్వర్ మహోన్నత సేవలు : కలెక్టర్ చిత్రా మిశ్రా

క్రమశిక్షణ, నిబద్ధతతో విధుల నిర్వహణ

అనేక క్లిష్టమైన రెవెన్యూ సమస్యలకు పరిష్కారం చూపారు

కరీంనగర్ ఆర్డీవో కుందారపు మహేశ్వర్ పదవీ విరమణ సన్మాన సభ

కరీంనగర్:జూన్ 06 (తెలంగాణ వాణి ప్రతినిధి)

తహసీల్దార్ స్థాయి నుంచి ఆర్డీవో స్థాయి వరకు రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆర్డీవో కుందారపు మహేశ్వర్ విశిష్టమైన సేవలు అందించారని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం రాత్రి కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహిం చిన కరీంనగర్ ఆర్డీవో కుందా రపు మహేశ్వర్ పదవీ విర మణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్,అదనపు కలెక్టర్లు,తహసీల్దార్లు,వివిధ శాఖల అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది,టీఎన్‌జీవో ప్రతిని ధులు కలిసి మహేశ్వర్ దంప తులను ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,క్రమశిక్షణ, నిబద్ధత,ఓర్పు,పట్టుదలతో రెవెన్యూ శాఖలో విధులు నిర్వహించిన మహేశ్వర్ అనేక క్లిష్టమైన రెవెన్యూ సమస్యలకు సమర్థవంత మైన పరిష్కారాలు చూపారని కొనియాడారు.ప్రజా సమస్య ల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ,పరిపాలనా నైపుణ్యం ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టాయని అన్నారు.జిల్లాలో వివిధ మండలాల్లో తహసీల్దార్‌గా,కలెక్టరేట్ ఏవోగా,అనంతరం కరీంనగర్ ఆర్డీవోగా పనిచేస్తూ అత్యుత్త మ సేవలు అందించారని, ఎక్కడా విధులు నిర్వహించి నా అక్కడి ప్రజల హృదయా ల్లో చెరగని ముద్ర వేసుకున్నా రని తెలిపారు.సామాన్య ప్రజల నుంచి ఉన్నతాధికారు ల వరకు అందరి మన్ననలు పొందిన అధికారి మహేశ్వర్ అని పేర్కొన్నారు.పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో,ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,డి.శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్,హుజూరాబాద్ ఆర్డీవో ఎస్ రమేష్ బాబు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు,తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, టీఎన్‌జీవో ప్రతినిధులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలి: జిల్లా ఎస్పీ

టేకులపల్లి, జూన్ 06 (తెలంగాణ వాణి):

వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికి ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం టేకులపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీకి ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తనిఖీల సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ, ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అలాగే ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేసి, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది విధులు, పనితీరుపై ఆరా తీశారు. స్టేషన్ పరిధిలో నమోదైన కీలక కేసుల పురోగతిని రికార్డుల ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవ హరించి, వారికి నమ్మకం కలిగేలా సేవలు అందించాలని సూ చించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నిరంతరం కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. డయల్-100కు ఫిర్యాదు అందిన వెంటనే బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా గస్తీ విధులను సమర్థ వంతంగా నిర్వహించాలని ఆదేశించారు. చివరగా, పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సత్యనారాయణ, ఎస్సైలు రాజేందర్, శ్రీనివాస్ రెడ్డి, సోమేశ్వర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రత, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

అచ్చంపేటలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

అచ్చంపేట, జూన్ 06 (తెలంగాణ వాణి):

పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం అచ్చంపేట పట్టణంలో విస్తృతంగా పర్యటించిన ఆయన పారిశుధ్య కార్యక్రమాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ప్రభుత్వ ఆసుపత్రి సేవలను పరిశీలించారు. ముందుగా పట్టణంలోని పలు వార్డుల్లో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ రహదారుల పరిశుభ్రత, చెత్త సేకరణ, డ్రైనేజీల నిర్వహణపై ఆరా తీశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి పురోగతిని సమీక్షించారు. లబ్ధిదారులు త్వరగా గృహ ప్రవేశం చేసేలా నిర్మాణాలను వేగవంతం చేయాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, ఆసుపత్రి పరిశుభ్రతను పరిశీలించారు. పాముకాటు, కుక్కకాటు చికిత్సలకు అవసరమైన మందులతో పాటు అన్ని రకాల అత్యవసర ఔషధాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సేవలు అందించడంతో పాటు వైద్యులు సమయపాలన పాటించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.

గోధుమవాగు బ్రిడ్జి మరమ్మతులకు చర్యలు తీసుకోవాలి

ఎంపీ రామసహాయంకు కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ వినతి

కొత్తగూడెం (తెలంగాణ వాణి)

రామవరం కొత్తగూడెంను కలిపే జాతీయ రహదారి (ఎన్. హెచ్ -30) పై ఉన్న గోధుమవాగు బ్రిడ్జి చిన్న వర్షానికే గుంతలు ఏర్పడి ప్రమాదాలకు కారణమవుతోందని, దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బ్రిడ్జిపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికే పలువురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై గాయపడినట్లు ఆమె ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి ప్రజలకు సురక్షిత రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్పొరేటర్ వినతిపై స్పందించిన ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి వర్షాకాలం పూర్తిస్థాయిలో ప్రారంభం కాకముందే సంబంధిత అధికారులతో మాట్లాడి బ్రిడ్జికి అవసరమైన మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎంపీకి కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ కృతజ్ఞతలు తెలిపారు.

వడదెబ్బ మరణాలకు రూ.4 లక్షల పరిహారం

ప్రకృతి విపత్తుగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం

నిబంధనల ప్రకారం బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

అచ్చంపేట, జూన్ 06 (తెలంగాణ వాణి)

రాష్ట్రంలో వడదెబ్బను ప్రకృతి విపత్తుగా గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం, వడదెబ్బ కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల పరిహారం అందజేస్తోంది. ఈ మేరకు బాధిత కుటుంబాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.అధికారుల వివరాల ప్రకారం, వడదెబ్బతో మరణించిన ఘటన జరిగిన 24 గంటలలోపు పోలీసు, రెవెన్యూ, వైద్య శాఖ అధికారులకు సమాచారం అందించాలి. మరణం వడదెబ్బ కారణంగానే సంభవించిందని నిర్ధారించేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహ పరీక్ష (పోస్ట్‌మార్టం) తప్పనిసరి.పరిహారం కోసం మరణ ధ్రువీకరణ పత్రం, మృతదేహ పరీక్ష నివేదిక, పోలీసు కేసు నమోదు పత్రం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలతో సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి.తహసీల్దార్ విచారణ అనంతరం జిల్లా కలెక్టర్ ఆమోదం మేరకు రాష్ట్ర విపత్తు స్పందన నిధి (ఎస్‌డీఆర్ఎఫ్) నుంచి పరిహారం మొత్తాన్ని మృతుడి వారసుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు.అయితే మృతదేహ పరీక్ష నిర్వహించకపోవడం లేదా మరణం వడదెబ్బ వల్లేనని అధికారికంగా నిర్ధారణ కాకపోవడం వంటి సందర్భాల్లో పరిహారం మంజూరు కాదని అధికారులు స్పష్టం చేశారు.

పోలీస్ అధికార లాంఛనాలతో ఏఆర్ కానిస్టేబుల్ రాజుకు అంతిమ వీడ్కోలు

కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయం

నాగర్ కర్నూల్, జూన్ 06 (తెలంగాణ వాణి)

ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఏఆర్ కానిస్టేబుల్ రాజు అంత్యక్రియలు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆదేశాల మేరకు కార్యక్రమం శుక్రవారం పిడుగుపాటుకు గురై మృతి చెందిన కానిస్టేబుల్ రాజు స్వగ్రామం ఉల్పరలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. రాజు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అడిషనల్ ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పోలీస్ శాఖ తరఫున కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం చెక్కు అందజేసిన అడిషనల్ ఎస్పీ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని పోలీస్ శాఖ హామీ మామిళ్ళపల్లి గ్రామ సమీపంలో పిడుగుపాటుకు గురై రాజు మృతి అంత్యక్రియల్లో ఆర్ఐ జగన్, ఆర్ఎస్ఐలు ప్రశాంత్, గౌస్ పాషా, శివాజీ పాల్గొన్నారు ఉప్పునుంతల ఎస్సై మహేష్‌తో పాటు జిల్లా పోలీస్ సిబ్బంది హాజరయ్యారు. పోలీస్ శాఖ గౌరవ వందనం మధ్య అంతిమ వీడ్కోలు పోలీస్ అధికార లాంఛనాలతో ఏఆర్ కానిస్టేబుల్ రాజుకు అంతిమ వీడ్కోలు పలికారు.

వృద్ధుడిని ఆప్యాయంగా పలకరించిన జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

అచ్చంపేట, జూన్ 06 (తెలంగాణ వాణి)

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజక వర్గంలోని బల్మూరు మండలం జింకుంట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ వృద్ధుడు గోరంట్ల సంజన్నను ఆప్యాయంగా పలకరించారు. గ్రామసభ సందర్భంగా 80 ఏళ్ల సంజన్న వద్దకు వెళ్లిన కలెక్టర్ ఆయన ఆరోగ్య పరిస్థితి, పింఛన్ అందుతున్న తీరు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా, వృద్ధులు ఇతర అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పేర్కొన్నారు.